ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు చోట్ల మానవహారాలు చేపట్టారు. స్వచ్ఛతా హీ సేవ కార్యాక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు. పచ్చదనం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 17

పటాన్‌చెరు: జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

నారాయణఖేడ్: జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

రామచంద్రాపురం: జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూఆదర్శ్‌రెడ్డి

న్యాల్‌కల్: రాంతీర్థం గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు

సంగారెడ్డి: జాతీయ పతకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్



నారాయణఖేడ్: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం

నారాయణఖేడ్, సెప్టెంబర్ 17: సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లిని అవమానించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, నాయకులు ఎం.ఏ.నజీబ్, పరశురామ్, విఠల్, ముజామిల్ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

నారాయణఖేడ్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ నజీబ్, పరశురామ్, ముజామిల్, విఠల్, లాయక్, మల్‌గొండ, సాయి యాదవ్, మశ్చందర్, దస్తగిర్, గౌరిప్రసాద్, మహేందర్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

వలసదారుల ఓట్లను తొలిగించాలి

తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న కౌలంపేట గ్రామస్తులు

కంది, సెప్టెంబర్ 17: ఓటరు జాబితా నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన వలసదారులను తొలిగించాలని మండలంలోని కౌలంపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం పరిశ్రమల్లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులను ఓటర్ జాబితాలో చేర్చడం సమంజసం కాదన్నారు. మంగళవారం తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే స్థానిక నాయకులు ఇలాంటి వారిని ఓటర్ జాబితాలో చేర్పించారన్నారు. గ్రామంలో 1,500కు పైగా ఓటర్లుంటే అందులో 600మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారన్నారు. వీరందరూ గ్రామంలో ఉండనివారని, స్థానిక అడ్రస్‌తో ఆధార్ కార్డు ఉన్నవారే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించి వెంటనే ఓటరు లిస్టులోని వలసదారులను తొలిగించాలన్నారు. లేని పక్షంలో కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌలంపేట గ్రామస్తులు రాజేందర్‌రెడ్డి, రాజు, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోహీర్, సెప్టెంబర్ 17: జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోహీర్ మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ.3.73 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందజేశారు. అనంతరం గొటిగార్‌పల్లి గ్రామంలో మృతి చెందిన రిటైర్డ్ హెచ్ఎం ఎర్రోళ్ల మాణిక్‌రావు మృతదేహానికి నివాళులర్పించారు. అతడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంతకుముందు శేఖాపూర్ గ్రామంలో 19వ తేదీ నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే హజ్రత్ షేక్ షహబొద్దీన్ ఉర్సుకు హాజరుకావాలని కమిటీ సభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నర్సింహులు, కలీం, చిన్నరెడ్డి, మహబూబ్‌ఖాన్ ఉన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

హత్నూర, సెప్టెంబర్ 17: ఆర్టీసీ, ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన ఘర్షణలో ఆటోడ్రైవర్ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హత్నూర పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ పటేల్‌విఠల్‌గౌడ్ ప్రయాణికులతో దౌల్తాబాద్ నుంచి మల్కాపూర్ వెళ్తున్నాడు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన బస్సు దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డి వెళ్తుంది. ముందు వెళ్తున్న ఆటో బస్సుకు సైడ్ ఇవ్వకపోవడంతో మల్కాపూర్ శివారులో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఇరువైపులా ట్రాఫిక్‌జామ్ అయ్యింది. ఈ పంచాయతీ పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. ఆర్టీసీ డ్రైవర్ అనిల్ ఫిర్యాదు చేస్తుండగా అక్కడే ఉన్న ఆటోడ్రైవర్ విఠల్‌గౌడ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి దవాఖానకు తరలించారు. పోలీసులు బెదిరించడంతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు విఠల్‌గౌడ్ తెలుపగా, పోలీసు సిబ్బంది ఎవరూ బెదిరించలేదని ఎస్ఐ సుభాష్ తెలిపారు.

పెరటికోళ్ల పంపిణీ

నారాయణఖేడ్, సెప్టెంబర్ 17: నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి నారాయణఖేడ్, కల్హేర్, మనూరు మండలాలకు చెందిన మహిళా సంఘాలకు చెందిన 150 మంది సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు.

జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు కవేలి విద్యార్థి

స్తంభాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థి మహమ్మద్ ముస్తఫా అహ్మద్

కోహీర్, సెప్టెంబర్ 17: మండలంలోని కవేలి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి మహమ్మద్ ముస్తఫా అహ్మద్‌కు అరుదైన అవకాశం లభించింది. ఢిల్లీలో 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ మనాక్ జాతీయ స్థాయి పోటీల్లో తన ప్రాజెక్టును ప్రదర్శిస్తున్నాడు. విద్యుత్ స్తంభాలపై లైట్లను సులభంగా ఏర్పాటు చేసే విధానాన్ని వివరిస్తున్నాడు. లైట్లను మార్చడం, విద్యుత్ తీగలకు మరమ్మతులు తేలికగా ఎలా చేయాలో తన వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా తెలియజేస్తున్నాడు. స్తంభంపైకి వెళ్లకుండానే లైటు తమ చేతికి అందేలా చేసి తన ప్రాజెక్టుతో ఆకట్టుకుంటున్నాడు. స్తంభాన్ని రెండు భాగాలుగా తయారు చేశాడు. మరమ్మతులు, లైటు వేయాలంటే మధ్యలో నుంచి పైభాగాన్ని కిందకు దించుతాడు. దీంతో ఎలాంటి పని చేయాలన్నా చేతికి అందుతుంది. సమాజానికి ఉపయోగపడేలా తన కుమారుడు ప్రాజెక్టును తయారు చేసి ఢిల్లీలో ప్రదర్శిస్తుండడంపై తండ్రి మహమ్మద్ అఫ్రోజ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈవో శంకర్, గైడ్ హజరబేగం అభినందనలు తెలిపారు. జిల్లా నుంచి మహమ్మద్ ముస్తఫాతోపాటు కాన్సాన్‌పల్లి పాఠశాల నుంచి స్రవంతి కూడా ఎంపిక కావడం విశేషం.

బస్టాప్‌కు అడ్డంగా ఎమ్మెల్యే కటౌట్

జిన్నారం, సెప్టెంబర్ 17: జిన్నారం మండలం ఊట్ల శివారులోని గడ్డ రైస్‌మిల్ వద్ద బస్టాప్‌కు అడ్డంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జన్మదిన కటౌట్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. దీంతో బస్టాండ్‌లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఒక వేళ బస్టాండ్‌లోకి వెళ్లినా రోడ్డు మీద బస్సులు, ఆటోలు కనిపించని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులు బస్టాప్‌లోకి వెళ్లకుండా పక్కన నిలబడ్డారు. బస్టాప్‌కు అడ్డంగా కటౌట్ ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఆ కటౌట్‌ను పక్కకు జరపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మంత్రి దామోదరకు వినతిపత్రం ఇస్తున్న షాపూర్ గ్రామస్తులు

రోడ్డు సౌకర్యం కల్పించాలి

రాయికోడ్, సెప్టెంబర్ 17: తమ గ్రామానికి మంచి రోడ్డు సౌకర్యం కల్పించాలని మండల పరిధిలోని శాపూర్ గ్రామానికి చెందిన యువకులు మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందించారు. మంగళవారం సంగారెడ్డిలో మంత్రి నివాసంలో గ్రామస్తులు ఆయనను కలిసి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. తమ గ్రామానికి కిలోమీటర్ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఏండ్లుగా బస్సులు రావడం లేదన్నారు. నాగేశ్, సిద్దు, తుకారం, నరేశ్, మల్లేశం, రామేశ్, దినాకర్ ఉన్నారు.

30తో 'ఓపెన్' పరీక్ష ఫీజు చెల్లింపునకు ఆఖరు

నిజాంపేట్, సెప్టెంబర్ 17: ఓపన్ టెంత్, ఇంటర్ పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోగా చెల్లించేందుకు అవకాశం ఉందని నిజాంపేట్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దేవీసింగ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు తిరిగి చదువుకునే అవకాశం ఉందన్నారు. పది, ఇటర్‌లో సీసీసీ, హెచ్ ఈసీ కోర్సులు చదువుకునే అవకాశం ఉందని, ఆసక్తి గల అభ్యర్థులు నిజాంపేట్ ప్రాథమిక పాఠశాలలో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

ప్రజా ఆకాంక్షలు పట్టించుకోని సర్కార్

కందిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న నాయకులు

కంది, సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కందిలోని పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలాది మంది వీరోచిత పోరాటం ద్వారానే తెలంగాణకు విమోచన దినం, అనేక మంది బలిదానాలు, త్యాగాల ద్వారా తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల రమేశ్, రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, పోచారం రాములు పాల్గొన్నారు.

గుమ్మడిదల: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

అమరవీరులకు ఘన నివాళి

గుమ్మడిదల, సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులు అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థి అమరవీరులకు నివాళులర్పించారు. మంగళవారం మండలంలోని దోమడుగులోని అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు మండ భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, యాదగిరి తదితరులు నివాళులర్పించారు.

బీఆర్ఎస్ నేతకు దుబ్బాక ఎమ్మెల్యే పరామర్శ

కొత్తపల్లిలో సంతోష్‌రెడ్డిని పరామర్శిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబర్ 17: బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు యావన్నగారి సంతోష్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఖమ్మం జిల్లాలో వరద బాధితులను పరామర్శించడానికి మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు పలువురు వెళ్లి పరామర్శిస్తుండగా కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలుగా వ్యవహరించి రాళ్లతో దాడి చేయగా మాజీ మంత్రి హరీశ్‌రావుకు రక్షణగా నిలిచిన గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన యావన్నగారి సంతోష్‌రెడ్డి గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి వెళ్లి సంతోష్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

విశ్వకర్మలకు అండగా ఉంటాం

రామచంద్రాపురం: భెల్‌లో స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 17: విశ్వకర్మలకు ఎప్పుడూ అండగా ఉంటామని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా భెల్‌లోని విశ్వకర్మ విరాట్ ఆలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవేంద్రాచారి, ఫని, ప్రసాద్, విష్ణు, మాయబ్రహ్మ, చెంచయ్య, ప్రభాకర్‌చారి ఉన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, సెప్టెంబర్ 17: మండల కేంద్రంతోపాటు బొంతపల్లి, కానుకుంట, అన్నారం, దోమడుగు గ్రామాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా భగవాన్ విశ్వకర్మకు చెందిన విశ్వశాంతి జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, చిమ్ముల నర్సింహారెడ్డి, రాజశేఖర్, ఉపసర్పంచ్‌లు సంజీవరెడ్డి, మొగులయ్య, శంకరయ్య చారి, రాజుచారి ఉన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి

నిజాంపేట్, సెప్టెంబర్ 17: విశ్వకర్మ కర్మ జయంతిని మండలంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన నిజాంపేట్ ఉమా సంగమేశ్వర ఆలయంలోని శ్రీ పోతులూరి వీరబ్రమేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వకర్మలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు

బొల్లారం, సెప్టెంబర్ 17: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు మల్లికార్జున కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయి. స్థానికుల ఇబ్బందులను తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ నరసింహారాజు సొంత నిధులతో గుంతలు పడ్డ రోడ్డుపై మట్టి పోయించి సమస్యను పరిష్కరించారు. కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను సైతం ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కల్హేర్, సెప్టెంబర్ 17: బైకు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లిన ఘటనలో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కల్హేర్ మండలం బీబీపేట్ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. బీబీపేట్ గ్రామానికి చెందిన మంగలి బాల్‌రాజ్(38) సోమవారం రాత్రి ఖానాపూర్ కే గ్రామానికి వెళ్తున్నాని చెప్పి ఇంటి నుంచి బైకుపై బయలుదేరాడు. ఈ క్రమంలో బైకు అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య శివలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1) పలాశ్ బిస్వాస్ S/o. పరిమల్, R/o. శివాజీనగర్, సంగారెడ్డి 2) సుజయ్ బిస్వాస్ S/o. పరిమల్ R/o. సోమేశ్వరవాడ, సంగారెడ్డి గార్లు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ టౌన్‌లో సర్వేనెం.25/2, ప్లాటు నెం. 21, విస్తీర్ణం: 133.33 చ॥గ॥లలో గృహ నిర్మాణం చేయుటకు లోను నిమిత్తము నాక్షయింటు ICICI BANK LTD లింగంపల్లి బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ పలాశ్ బిస్వాస్, సుజయ్ బిస్వాస్ గారలు ఇట్టి ప్లాటును మొహ్మద్ మజహరుద్దీన్ S/o. మొహ్మద్ నసీరుద్దీన్ R/o. నారాయణఖేడ్, సంగారెడ్డి గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2447/2019 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేలడీడ్ నెం. 671/2016 గలది పోయినదని పై అభ్యర్థులు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని, పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI BANK LTD లింగంపల్లి బ్రాంచ్ వారు ప్రసీదుకాగలరు.

ఇం/- ఇట్లు: సాన చంద్రమోహన్
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999



కోహీర్: నారింజ వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

సంగారెడ్డి మహబూబ్ సాగర్‌లో వినాయక నిమజ్జనం



పటాన్‌చెరు: సిద్ధి గణపతి పల్లకీసేవలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

మునిపల్లి: పెద్దగోపులారంలో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

గంగమ్మ చెంతకు గణనాథుడు

తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ చెంతకు చేరాడు. మంగళవారం భక్తులు శోభాయాత్రగా ఏకదంతుడిని ఊరేగిస్తూ తీసుకెళ్లి దగ్గర్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. భక్తుల కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలు చోట్ల లడ్డూ వేలం ఉత్సాహంగా కొనసాగింది. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లిలో దుబ్బాక ఎమ్మెల్యేల కొత్త ప్రభాకర్‌రెడ్డి, జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేటలో గణేశుడిని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దర్శించుకొన్నారు. నిమజ్జనాలు జరిగే చోట్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారికంగా అన్ని ఏర్పాట్లు చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 17



రామచంద్రాపురం: రూ.3.67లక్షలకు లడ్డూ దక్కించుకున్న బీఆర్ఎస్ నేత రాజ్‌కుమార్

రూ.2 లక్షలకు లడ్డూ దక్కించుకున్న బీఆర్ఎస్ నేత కుమార్‌గౌడ్ దంపతులు

సంగారెడ్డిలో లడ్డూ వేలం పాట

కోహీర్: జహీరాబాద్‌లో గణేశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

గుమ్మడిదల: నల్లవల్లిలో వినాయకుడి మండపం వద్ద దుబ్బాక ఎమ్మెల్యే కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు, బీఆర్ఎస్ నేత గోవర్ధన్‌రెడ్డి